# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ సోమవారం, 25 - నవంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 110 పేజీలు 08 వెల : 6/-


## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం



ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిద్దాం

జగిత్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిన కేసీఆర్

పదవులకు రాజీనామా చేయకుండా పార్టీ మారిన ఎమ్మెల్యే సంజయ్ ను ప్రజలు క్షమించరు

జగిత్యాల నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలతో ఎమ్మెల్సీ కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

భారత దేశ చరిత్రలోనే అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం ఎక్కడా లేదని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయకుండా పార్టీ మారిన వ్యక్తులను ప్రజలు క్షమించరని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేసారు. బంజారాహిల్స్ లోని నివాసంలో జగిత్యాల నియోజకవర్గ నాయకులతో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. రేపు ఉదయం 11 గంటలకు కులగణన కమిషన్ కు రిపోర్ట్ అందజేయనున్న నేపథ్యంలో బీసీ సంఘాల నాయకులతోనూ ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు.

### జగిత్యాలతో ఆత్మీయ అనుబంధం

జగిత్యాలతో తనకు ఆత్మీయ అనుబంధం ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 2014లో నిజామాబాద్ ఎంపీగా తాను గెలిచినా, జగిత్యాల ఎమ్మెల్యేగా సంజయ్ కుమార్ ఓడిపోయారని, కానీ పార్టీలకు అతీతంగా వచ్చిన తెలంగాణను అభివృద్ధి చేసుకువాలని, కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నా అభివృద్ధిలో జగిత్యాల వెనకబడొద్దు అనే ఆదేశాలను కేసీఆర్ ఇచ్చారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే చిన్న జిల్లాలు ఏర్పాటు చేసుకోవాలని, చిన్న జిల్లాల ద్వారానే ఎక్కువ అభివృద్ధి జరుగుతుందని, గ్రామాల్లో ఉన్న ప్రతి పేద వ్యక్తికి కూడా తెలంగాణ సాధించిన ఫలితం అందుతుందని, కేసీఆర్ తెలంగాణ ఉద్యమం రోజుల్లోనే చెప్పేవారని ఎమ్మెల్సీ కవిత వివరించారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్, జగిత్యాల జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు, హైదరాబాద్ తరువాత ఎక్కువ సంఖ్యలో 4,500 డబుల్ బెడ్ రూం ఇండ్లు జగిత్యాలకే కేటాయించి ప్రత్యేక శ్రద్ధ చూపెట్టారని కవిత తెలిపారు.

### నాయకులు పార్టీ మారినా.. కార్యకర్తలు పార్టీతోనే

ప్రస్తుతం పార్టీ మారిన ఎమ్మెల్యే సంజయ్, అప్పుడు ఎమ్మెల్యే కాకపోయినా, పార్టీ ప్రతి కార్యక్రమంలో వేదిక పైకి తీసుకొచ్చి కాబోయే ఎమ్మెల్యే అంటూ ఐదు సంవత్సరాల పాటు ప్రతి గ్రామంలో చెప్పామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఓడిపోయినా వదిలేయకుండా గౌరవంగా చూసుకుంటామనే సందేశం ఇచ్చిన సభ్యత గల పార్టీ బీఆర్ఎస్ అన్నారు. ఆనాడు జగిత్యాల ఎమ్మెల్యేగా ఉన్న జీవన్ రెడ్డి ఎన్ని ఆకృత్యాలు, అఘాయిత్యాలు చేసినా బీఆర్ఎస్ కార్యకర్తలంతా ముందుండి కొట్లాడారు కాబట్టే, జగిత్యాలలో గులాబీ జెండా ఎగిరిందని ఆమె తెలిపారు. నాయకులు పార్టీలు మారినా కార్యకర్తలు పార్టీలోనే ఉంటారని చెప్పడానికి మంచి ఉదాహరణ జగిత్యాల నియోజకవర్గం అని పేర్కొన్నారు.

### పార్టీ మారిన వ్యక్తులను ప్రజలు క్షమించరు

ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీకి మారిపోయినప్పుడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వెళ్తే అర్థముండేదని, కానీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా గోడ మీద పిల్లిలాగ ఉండటం తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడం లాంటిదని కవిత ఫైర్ అయ్యారు. అలాంటి వ్యక్తులను ప్రజలు క్షమించరని కవిత స్పష్టం చేసారు. ఎమ్మెల్యే పదవిని అడ్డు పెట్టుకోవడం పిరికితనమని, అలాంటి నాయకులు బీఆర్ఎస్ కు అవసరం లేదని స్పష్టం చేసారు. గులాబీ జెండా అంటేనే గుండె ధైర్యం, గులాబీ జెండా అంటేనే ఉద్యమ పిడికిలి అని అన్నారు. పిరికివాళ్లు, పదవుల వ్యామోహం ఉన్న వాళ్లు బీఆర్ఎస్ పార్టీకి అవసరం లేదన్నారు.

మిగతా 6లో..

## 29న దీక్షా దివస్

● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ ఉద్యమ సందర్భంలో కేసీఆర్ చేపట్టిన దీక్షను స్ఫూర్తిగా తీసుకుని.. కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి తెలంగాణకు విముక్తి కల్పించడానికి మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 29న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. 33 జిల్లా కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో 29న దీక్షా దివ్‌సను నిర్వహించేందుకు ఇన్‌చార్జ్‌ల ను నియమించినట్లు తెలిపారు. ఇందు కోసం 26న సన్నాహక సమావేశాలు, 29న నిమ్స్‌లో అన్నదాన కార్యక్రమం చేపడతామన్నారు. కేసీఆర్ దీక్ష విరమించిన డిసెంబరు 9న మేడ్చల్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని చెప్పారు. దీక్షా దివస్ కార్యక్రమానికి మాజీ సీఎం కేసీఆర్ హాజరుకారని, ఆయనకు కృతజ్ఞతలు తెలిపేందుకే ఈ కార్యక్రమాలని కేటీఆర్ వెల్లడించారు. రేవంత్‌రెడ్డిది నోరైతే నిజాలు వస్తాయని.. మూసీ అయితే మాయమాటలే వస్తాయని కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు.

## నేడు బిసి రణభేరీ మహాసభ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిసి రణభేరీ మహాసభ ను సోమవారం నిర్వహించనున్నట్లు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య వెల్లడించారు. ఆయన హైదరాబాద్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ చట్టసభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, ఇందుకోసం రేపటి నుంచి జరుగనున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటులో బిసి బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బిసిలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అన్నారు. బిసిలకు కేంద్ర స్థాయిలో ఒక్క స్కీమ్ కూడా లేదని, దశాబ్దాలుగా ఈ వివక్ష కొనసాగుతోందని అన్నారు. రేపటి రణభేరి సభకు అఖిలపక్ష నేతలు వస్తున్నారని కూడా కృష్ణయ్య తెలిపారు.

## నేడు ఢిల్లీకి సిఎం రేవంత్‌రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం మరోసారి ఢిల్లీ వెళ్తున్నారు. గతంలో సీఎం ఢిల్లీకి చాలాసార్లు వెళ్లినప్పటికీ, ఈ సారి పర్యటనకు ప్రాధాన్యత ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో పాటు పార్టీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ముగ్గురిని ఒకేసారి రేవంత్‌రెడ్డి కలువబోతున్నారని ఈ వర్గాల సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తునా విజయోత్సవాలకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సరిగ్గా వచ్చేనెల డిసెంబర్ 7కు ఏడాది అవుతుండటంతో ఆ రోజు హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి పార్టీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా కలిసి ఆహ్వానించనున్నారు. అలాగే విజయోత్సవాల సందర్భంగా సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి కూడా పార్టీ అగ్రనేతలలో ఒక్కరిని రప్పించాలని సీఎం భావిస్తున్నారు. వీరిని కలిసే సందర్భంగా ఈ కార్యక్రమానికి కూడా సీఎం ఆహ్వానించనున్నట్టు తెలిసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాటు అధికారంలో ఉండి కూడా అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. వారు చేయని పనిని తమ కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించాలని సీఎం రేవంత్‌రెడ్డి పట్టుదలతో ఉన్నారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ప్రజల సెంటిమెంట్‌తో ముడిపడి ఉండటంతో ఈ కార్యక్రమానికి పార్టీ అగ్రనేతల ఒక్కరని కచ్చితంగా రప్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి పట్టుదలతో ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా డిసెంబర్ 7న విజయోత్సవ సభ, డిసెంబర్ 9 తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణలను వేర్వేరుగా నిర్వహించనుండటంతో ఈ రెండు కార్యక్రమాలకు పార్టీ పెద్దలను రప్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. ఏడాది కాలంగా ఊరిస్తున్న మంత్రివర్గ విస్తరణ ఎట్టకేలకు ఈ సారి

మిగతా 6లో..

## అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేనా..?



4లో..

## సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది



6లో..

## పంత్ @27కోట్లు

ఐపీఎల్ వేలంలో రిషబ్ పంత్‌కు రికార్డు ధర

శ్రేయస్‌కు రూ.26.75 కోట్లు, అయ్యర్‌కు రూ.23.75 కోట్లు



జెడ్డా : ఐపీఎల్ 2008 ఆటగాళ్ల వేలంలో వికెట్ కీపర్ బ్యాటర్ ఎం.ఎస్ ధోని రికార్డు ధరతో చరిత్ర సృష్టించిన సన్నివేశం 2024 ఆటగాళ్ల మెగా వేలంలో పునరావృతం అయ్యింది. యువ ఆటగాడు రిషబ్ పంత్ ఐపీఎల్ వేలం చరిత్రలోనే అత్యధిక ధర సొంతం చేసుకున్నాడు. రూ.27 కోట్ల భారీ ధరతో లక్నో సూపర్‌జెయింట్స్ పంత్‌ను దక్కించుకుంది. శ్రేయస్ అయ్యర్ సైతం కండ్లుచెదిరే ధర సాధించాడు. పంజాబ్ కింగ్స్ రూ.26.75 కోట్లకు గత సీజన్ టైటిల్ నెగ్గిన కెప్టెన్‌ను సొంతం చేసుకుంది. యువ ఆల్‌రౌండర్ వెంకటేశ్ అయ్యర్ ఊహించన రీతిలో రూ.23.75 కోట్లు దక్కించుకున్నాడు. విదేశీ ఆటగాళ్లలో జోశ్ బట్లర్ రూ.15.75 కోట్లు (గుజరాత్ టైటాన్స్), మిచెల్ స్టార్క్ 11.75 కోట్లు (ఢిల్లీ క్యాపిటల్స్), కగిసో రబాడ రూ.10.75 కోట్లు (గుజరాత్ టైటాన్స్) ఆకర్షణీయ ధర దక్కించుకున్నారు. సౌదీ అరేబియా రాజధాని జెడ్డా వేదికగా ఐపీఎల్ 2025 ఆటగాళ్ల మెగా వేలం ఆదివారం మొదలైంది. డెవిడ్ వార్నర్, జానీ బెయిర్‌స్టో, దేవదత్ పడిక్కల్, ఉమేశ్ యాదవ్‌లను ఎవరూ తీసుకోలేదు.

### సరికొత్త చరిత్ర :

ఐపీఎల్ వేలంలో రిషబ్ పంత్ చరిత్ర సృష్టించాడు. పంత్ కోసం లక్నో సూపర్ జెయింట్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ పోటీపడ్డాయి. ధర రూ.10 కోట్లు దాటిన తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎంట్రీ ఇచ్చింది. లక్నోతో రూ. 20.50 కోట్ల వరకు పోటీపడింది. రూ.20.75 కోట్లతో వేలంలో లక్నో దక్కించుకోగా.. ఢిల్లీ క్యాపిటల్స్ ఆర్‌టీఎం కార్డ్ ప్రయోగించింది. దీంతో రూ.27 కోట్ల ఫైనల్ బిడ్‌తో లక్నో సూపర్ జెయింట్స్ స్టార్ ఆటగాడిని దక్కించుకుంది. శ్రేయస్ అయ్యర్ సైతం రికార్డు ధర అందుకున్నాడు. కోల్‌కత నైట్‌రైడర్స్, పంజాబ్ కింగ్స్‌తో పాటు ఢిల్లీ క్యాపిటల్స్ శ్రేయస్‌పై ఆసక్తి చూపించాయి. కోల్‌కత ఆర్‌టీఎం వాడుకోలేదు. దీంతో రూ.26.75 కోట్లకు శ్రేయస్ అయ్యర్ పంజాబ్ గూటికి చేరుకున్నాడు. రూ.26.50 కోట్ల వరకు ఢిల్లీ క్యాపిటల్స్ శ్రేయస్ కోసం ప్రయత్నించింది. పేసర్ అర్షదీప్ సింగ్‌ను పంజాబ్ కింగ్స్ తిరిగి తీసుకుంది. ఆర్‌టీఎంతో రూ.18 కోట్లకు కొనుగోలు చేసింది. జోశ్ బట్లర్, కగిసో రబాడలు గుజరాత్ టైటాన్స్ గూటికి చేరారు. మిచెల్ స్టార్క్‌ను ఢిల్లీ తీసుకుంది. ఆరుగురు దిగ్గజ ప్లేయర్ల మొదలైన వేలం.. రికార్డు ధరతో ప్రకంపనలు సృష్టించింది.

### వెంకటేశ్ వావ్ :

యువ ఆల్‌రౌండర్ వెంకటేశ్ అయ్యర్ కోసం ఫ్రాంఛైజీలు పోటీపడ్డాయి. మంచి పేస్, ధనాధన్ బ్యాటింగ్‌తో అయ్యర్ విలువైన ఆల్‌రౌండర్‌గా పేరు గడించాడు. కోల్‌కత మొదటి నుంచి అయ్యర్ కోసం పోటీపడింది. లక్నో, బెంగళూర్ సైతం రేసులో నిలిచినా రూ.23.75 కోట్లతో అయ్యర్‌ను కోల్‌కత దక్కించుకుంది. వెంకటేశ్ అయ్యర్ కోసం రూ.23.75 కోట్ల వరకు వెళ్లిన కోల్‌కత.. శ్రేయస్ అయ్యర్‌ను రూ.10 కోట్ల తర్వాత పట్టించుకోలేదు. కెఎల్ రాహుల్ రూ.14 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్‌కు వెళ్లాడు. హ్యారీ బ్రూక్ రూ.6..25 కోట్లు, జేక్ ఫ్రేసర్ మెక్‌గుర్క్ రూ.9 కోట్లకు, నటరాజన్ రూ.10.75 కోట్లకు క్యాపిటల్స్‌కు దక్కారు. ఆఫ్ స్పిన్నర్ అశ్విన్ మళ్లీ సూపర్‌కింగ్ అయ్యాడు. రూ.9.75 కోట్లకు చెన్నై అతడిని తీసుకుంది.

మిగతా 6లో..

TIMES OF VARTHA (25-11-2024)MAD_times of varha main (13-2).qxd 11/25/2024 6:20 AM Page 2



## 26న జరిగే నిరసన ర్యాలీని జయప్రదం చేయండి

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈనెల 26న నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతాంగ వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26వ తేదీన రాజీవ్ గాంధీ ఆడి టోరియం నుంచి ధర్నా చౌక్ నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడా పెట్టుబడిదారులకు ఆర్థికపరమైన మినహాయింపులను ఈ దేశంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న 47 కోట్ల మంది కార్మికులకు ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకుండా పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి కార్మికులకు హక్కులు లేకుండా చేస్తుందన్నారు. రైతాంగ వ్యతిరేక బిల్లులు తీసుకొచ్చి రైతుల పండించిన పంటకు మద్దతు ధర లేకుండా, విద్యుత్ సవరణ బిల్లును తీసుకొచ్చి విద్యుత్ ప్రైవేట్ ఉంటుందని అన్నారు. కావున కేంద్ర కార్మిక సంఘాలు రైతాంగ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే నిరసన ర్యాలీలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పి. నర్సింగరావు, కార్యదర్శి అనిల్, నాయకులు కండ్లకోయ గంగాధర్, రాధా కుమార్, సఖి సురేష్ , అలీ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపు నిర్వాహకులకు సోషల్ మీడియా ద్వారా మెసేజ్ లు..

### బహిర్గతమైన బోధన్ ఎక్సైజ్ సీఐ నిర్వాకం..

## దాడులకు ముందే సమాచారం...

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్






బోధన్ సీఐ పవన్ గౌడ్ ఓ సోషల్ మీడియాలో చేసిన మెసేజ్ వైరల్ గా మారుతుంది. తాము దాడులకు వస్తున్నామని బెల్ట్ షాపుల నిర్వాహకులు అప్రమత్తం కావాలంటూ తాను సోషల్ మీడియా ద్వారా అందించిన సమాచారం విస్మయానికి గురిచేస్తోంది. ఏకంగా ఎక్సైజ్ శాఖ బోధన్ సీఐ ఓ సోషల్ మీడియాలో తాము దాడులకు వస్తున్నామని అక్రమ దందా చేసుకునే మద్యం వ్యాపారులకు దాడులకు ముందే సమాచారం ఇవ్వడం సర్వత్ర విమర్శలకు తావిస్తోంది. ఆకస్మికంగా దాడులు చేపట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులే అక్రమార్కులకు అండగా నిలుస్తుండడం పలు ఆరోపణలకు దారితీస్తోంది. ప్రతినెల బెల్ట్ షాపుల నిర్వాహకుల వద్ద నుండి కాసులు తీసుకోవడం వల్లే బెల్ట్ షాపుల నిర్వాహకులకు స్వయంగా ఎక్సైజ్ శాఖ సీఐ ముందస్తుగా సమాచారం అందించడం జరుగుతోందన్న ఆరోపణలు గుప్పుమంటు న్నాయి. ప్రస్తుతం ఈ వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు సీరియస్ గా ఉన్నట్లు సమాచారం. బెల్ట్ దందాపై కఠినంగా వ్యవహారాల్సిన అధికారే అక్రమ దందా చేసుకునే వారికి సమాచారాన్ని ఇచ్చి మరి దాడులకు వెళ్లడం లో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. ఉన్నతాధికారులు సమగ్రంగా విచారణ చేపడితే అసలు విషయాలు బహిర్గతమయ్యే అవకాశాలు ఉన్నాయి. బోధన్ ఎక్సైజ్ శాఖ సీఐ విధుల్లో ఎంతటి అంకితభావంతో పనిచేస్తున్నారో ఈ మెసేజ్ ని చూస్తేనే అర్థమవుతుంది. ఉన్నతాధికారులు దొంకను లాగితే సీఐ బాగోతం బహిర్గతమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ దిశగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## డిసెంబర్ 4న 'హరిదా' మహాసభ

### ప్రముఖ కవి డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డికి సరస్వతీరాజ్ తెలంగాణ విశిష్ట సాహిత్య పురస్కారం ప్రదానం

### గణపురం దేవేందర్, క్యాతం సంతోష్ కుమార్ వెల్లడి

### ఔత్సాహిక కవులు 29లోగా పేర్లు నమోదు చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కల్చరల్



హరిదా రచయితల సంఘం ఆరవ మహా సభ డిసెంబర్ 4వ తేదీ బుధవారం సాయంత్రం 5 గంటలకు నవ్య భారతి గ్లోబల్ స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్, నవ్య భారతి విద్యాసంస్థల అధినేత కె. సంతోష్ కుమార్ తెలిపారు. మహాసభలో ప్రధాన అంశంగా "సరస్వతీరాజ్ హరిదా తెలంగాణ విశిష్ట సాహిత్య పురస్కారాన్ని" ప్రఖ్యాత కవి విమర్శకుడు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డికి అందజేయనున్నట్లు వారు తెలిపారు. జిల్లా సాహిత్య రంగంలో కృషి చేస్తున్న వారికి సరస్వతీరాజ్ అవార్డులు అందజేయనున్నారని తెలిపారు. గతంలో ఈ పురస్కారాన్ని ప్రఖ్యాత కవులు డాక్టర్ సామల సదాశివ, ఆచార్య ఎన్. గోపి, డాక్టర్ నందిని సిద్ధారెడ్డి, డాక్టర్ నాళేశ్వరం శంకరం, ఇందూరు అన్నమయ్య వీ. నరసింహ రెడ్డి అం దుకున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఔత్సాహిక కవులు 29వ తేదీలోగా తమ పేర్లను 88972 13286, 83740 02227 నెంబర్లలో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. కవులు రచయితలు సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హరిదా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసర్ల నరేశ్ రావు, కోశాధికారి డాక్టర్ గంట్యాల ప్రసాద్, అధికార ప్రతినిధి నరాల సుధాకర్, ఉపాధ్యక్షుడు తిరుమల శ్రీనివాస్ ఆర్య, సీనియర్ కవి పంచ రెడ్డి లక్ష్మణ, కౌయ్యాడ శంకర్, డాక్టర్ మద్దుకూరి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల హననానికి వ్యతిరేకంగా సంఘటితం కావాలి !...

### గొర్రె పాటి మాధవరావు...



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



మానవ హక్కుల హననం ఏకోణంలో జరిగినా వాటికి వ్యతిరేకంగా సంఘటితం అయి ఉద్యమించాలని మానవహక్కుల వేదిక రాష్ట్ర పూర్వ అధక్షులు, సీనియర్ న్యాయవాది గొర్రె పాటి మాధవరావు అన్నారు. ఆదివారం బోధన్ పట్ట ణంలోని లయన్స్ కంటి ఆస్పత్రి మీటింగ్ హాల్ లో మానవ హక్కుల వేదిక 7వ జిల్లా మహసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా హజరై మాధవరావు మాట్లాడారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులుగా గుర్తించిన జీవించే హక్కు, భావ ప్రకటన స్వేచ్ఛ, నేటి ప్రజాస్వామిక వ్యవస్థలో అపహాస్యం పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ దార్శనికులు కలలు గన్న సమానత్వం, స్వేచ్ఛ, హక్కులు మసక బారుతున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగ లక్ష్యాలు సాధించాలని ప్రభుత్వాలు కర్తవ్యంగా గుర్తించడం లేదని తెలిపారు. ప్రశ్నించే గొంతుకలను ప్రభుత్వాలు క్రూరంగా అణచి వేస్తున్నాయని, ఈ వైఖరి ప్రజస్వామ్య రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని వివరించారు. తమ వేదిక హక్కుల రక్షణకు పోరాడుతుందని, ఈ ఉద్యమంలో మేధావులు, విద్యా వంతులు, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సల్ప రమేష్, జిల్లా అధ్యక్షులు గడ్డం గంగులు, ప్రతినిధులు సరిత, అహ్మద్ అరుణ రేఖ, మీన సహాని, మారుతి, అరుణ్, నరేందర్, న్యాయ వాదులు సంగం, రమేష్, అన్వేష్, శ్రీనివాస్, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్టాఫ్ బాల్‌లో బాలుర జట్టు విజయకేతనం

### ఉత్తమ ప్రతిభ కనబరిచిన రోహిత్ కు బెస్ట్ పిక్చర్ అవార్డు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో నిజామాబాద్ జిల్లా బాలుర జట్టు విజయకేతనం ఎగురవేసింది. ఈనెల 23 నుంచి 24 వరకు మెదక్ జిల్లా మాసాయిపేట్ లో జరిగిన 9వ రాష్ట్ర సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా బాలుర జట్టు ఫైనల్ మ్యాచ్లో మెదక్ జట్టు పై తలపడి 7–1 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి టోర్నమెంట్ ఛాంపియన్ గా నిలిచింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథి మెదక్ జిల్లా విద్య శాఖ అధికారి డాక్టర్ రాధాకృష్ణన్ రావు చేతుల మీదుగా ట్రోఫీ, గోల్డ్ మెడల్ అనుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగామోహన్ జిల్లా జట్టు విజయం పై హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ఉత్తమ పిక్చర్ రోహిత్ ప్రత్యేక బహుమతిని రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు కే. శోభన్ బాబు, అభిషేక్ గౌడ్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ లు పి. నీరజ రెడ్డి, సంగీతరావు, పవన్ కుమార్, రాజ్ కుమార్, రాజేందర్, టి. సునీత, మర్కంటి సుజాత, చిప్ప నవీన్, సురేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ. నరేష్, సాయి కుమార్, తిరుపతి జిల్లా జట్టుకు కోచ్ కం మేనేజర్లుగా వ్యవహరించారు.

## కల్లు సీసాలో ప్లాస్టిక్ కవర్...



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

చేసిన కాయకష్టం మరిచిపోదామని ప్రజలు సేవిస్తున్న కల్లులో ఆందోళన కలిగించే అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. కొన్ని రోజుల క్రితం రెంజల్ మండల కేంద్రంలో కల్లు సీసాలో బల్లి రావడంతో ఓ వ్యక్తి ఆసుపత్రి పాలైన విషయం తెలిసిందే. ఆ ఘటన మరువక ముందే ఆదివారం బోధన్ మండలం ఊట్ పల్లి గ్రామంలోని ఓ కల్లు దుకాణంలో కల్లు సీసాలో చిన్న పాటి ప్లాస్టిక్ కవర్ రావడంతో కల్లు సేవిస్తున్న వ్యక్తి భయాందోళనకు గురయ్యాడు. కల్లు బట్టి నిర్వాహకుడితో వాగ్వివాదానికి దిగాడు. ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయకుండా కల్లుబట్టి నిర్వాహకుడు సముదాయించడంతో సమస్య సర్ధు మణిగింది. కల్లుబట్టిల నిర్వహణపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సిపిఎం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు శిక్షణ తరగతులు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

సిపిఎం పార్టీ కార్యకర్తలకు మొదటి రోజు పార్టీ కార్యాలయంలో శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా పార్టీ జెండాను ఎగరవేసిన అనంతరం శిక్షణ తరగతులను ప్రారంభించారు. పని పద్ధతుల అనే అంశం పైన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ బోధించారు. ఇంట్లో ఉన్న మూఢనమ్మకాలు కులమత ప్రభావాలతోటి పేద ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, శాస్త్రీయ దృక్పథంతో వాస్తవాలను గ్రహించే పద్ధతుల్లో ప్రజా సమస్యలను అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు నిర్మాణం కార్యక్రమం అంశం పైన కార్యకర్తలకు వివరించారు. సమాజంలో వర్గ పోరాటాల ద్వారా మాత్రమే ప్రజల అసలు నుండి విముక్తి లభిస్తుందని వర్గ పోరాటాల నిర్మాణంలో కర్తలు చురుకుగా పాల్గొని విప్లవ సాధన కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, వెంకటేష్, శంకర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు నన్నే షాప్, సుజాత, మోహన్ రావు, విగ్నేష్ తదితరులతోపాటు పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పెగడ పల్లిలో గణపతి పూజ...

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ మండలం పెగడపల్లి గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి మందిరం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ఆదివారం గణపతి పూజ నిర్వహించారు. నూతన ఆలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా గణపతి పూజ,జలా నివాసము,యజ్ఞ హోమ కార్యక్రమాలను వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామములో ఒగ్గు కథలో రాష్ట్ర అంతర్జాతీయగా పేరు పొందిన కళాకారుడు సతీష్ ఒగ్గు కథను చెప్పారు .అదేవిధంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భజన మండలి వారు భజన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వీడిసి చైర్మన్ లక్ష్మారెడ్డి, ఆలయకమిటీ చైర్మన్ పోతారెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ రాజారెడ్డి ,మేడి రవి, లక్ష్మణ్ ,బదూరికృష్ణారెడ్డి, నాగభూషణ్ రెడ్డి ,ఓడ్డెన్న, గంగాధర్ ,సాయిలు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ లో ముగ్గురికి మెడల్స్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో నిజామాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు వెయిట్ లిఫ్టర్లు ఆయా కేటగిరీలలో మెడల్స్ సాధించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా సికింద్రాబాద్ లోని జిమానా గ్రౌండ్స్ లో అండర్ 17, అండర్ 19 విభాగాలలో బాల బాలికల రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో బాలుర విభాగంలో 81 కేజీల కేటగిరీలో జన్నెపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి ఎల్. పూర్ణానంద్ సిల్వర్ మెడల్ సాధించగా డిచ్పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి వి. సిద్ధు 61 కేజీల కేటగిరీలో బ్రాంజ్ మెడల్ సాధించాడు. అదేవిధంగా బాలికల విభాగంలో రెంజల్ మోడల్ స్కూల్ విద్యార్థి జి. మాలతి 81 కేజీల కేటగిరిలో బ్రాంజ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. నిజామాబాద్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన జిల్లా బాలబాలికల వెయిట్ లిఫ్టింగ్ బృందానికి డిచ్పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ స్వప్న, సిరికొండ జిల్లా పరిషత్ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ అబ్బయ్య కోచ్ కం మేనేజర్లుగా వ్యవహరించారు.

## షబ్బీర్ అలీని సన్మానించిన టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు సుమన్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఎస్సీ , ఎస్టి, బీసీ, మైనారిటీ ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ను టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హైదరాబాదులో టీఎన్జీవోస్ పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం షబ్బీర్ అలీ టీఎన్జీవో నూతన జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాశెట్టి సుమన్ కుమార్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సుమన్ కుమార్ ఉద్యోగుల సమస్యలపై చర్చించగా సానుకూలంగా స్పందించిన షబ్బీర్ అలీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహాధ్యక్షుడు చిట్టి నారాయణ రెడ్డి, కేంద్ర భాద్యులు పోల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గుడికందుల సంజీవయ్య, కోశాధికారి టి. దినేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, ఉమా కిరణ్, ప్రకాష్, జాన్ వెస్లీ, శశికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో తెలంగాణ ద్రోహుల పరిపాలన

**ప్రజలను మేల్కొల్పే దిశగా బిఆర్ఎస్ గ్రామ గ్రామాన దీక్ష దివస్ కార్యక్రమాలు**

**కంచర్ల రామకృష్ణారెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుల పిలుపు**




టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ను అతిగా ఊహించుకొని బిఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని. అందుకు ప్రతిఫలంగా అన్ని వర్గాల ప్రజలు, రైతులు సమస్యలతో సతమత మౌతు నరకం అనుభవిస్తున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివారం బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అలనాటి తెలంగాణ ద్రోహులు ఎన్నికల్లో అమలు కాని హామీలతో రాష్ట్ర ప్రజలను వంచించి తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ వారిని మేల్కొల్పే దిశగా బిఆర్ఎస్ పార్టీ జిల్లాలోని 17 మండలాలు అన్ని మున్సిపాలిటీలలో దీక్ష దివస్ కార్యక్రమాలను నిర్వహించ నున్నామని వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కల్వకుంట్ల చంద్రశేఖర రావు దీక్ష దీక్షలు చేపట్టడంతో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించడంతో కెసిఆర్ తన దీక్షను విరమించారని ఆయన గుర్తు చేశారు. దీక్ష దివస్ గుర్తింపుగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఈనెల 26న ఉమ్మడి నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రి గుంత కండ్ల జగదీశ్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించ నున్నమని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను దీక్షా దివస్ రోజున వివరించేందుకు బృహత్తర కార్యక్రమాన్ని రూపకల్పన చేయనున్నామని తెలిపారు. నిర్వహించబోయే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా నుండి ముఖ్య కార్యకర్తలు అందరూ హాజరుకావాలని కంచర్ల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏవి కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, బీరు మల్లయ్య యాదవ్, జనగాం పాండు, అధికం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న చిన్నారులు...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని న్యూటన్ పాఠశాల ఏడవ తరగతి విద్యార్థులువినూత్నమైనఆలోతో మానవత్వాన్ని చాటుకున్నారు. బాన్సువాడ పట్టణంలో నిస్సాహాయక స్థితిలో ఉన్న నిరుపేదలు చలికితట్టుకోలేకపోతున్న దృశ్యాలను చూసి వారు చలించిపోయారు. చిన్నారులందరూ కలిసి సుమారు 5,000/-రూపాయలుపోగుచేసుకొని ఆదివారం నిరాధారమైన నిరుపేదలను గుర్తిస్తూ ప్రతి ఒక్కరికి దుప్పట్లను పంపిణీ చేశారు..చిన్నారుల ఆలోచనను బాన్సువాడ పట్టణ ప్రజలు, నాయకులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో న్యూటన్ పాఠశాల ప్రిన్సిపల్ మహేందర్, విద్యార్థులు సయ్యద్ నిహాల్ హుస్సేన్, సాక్షిత్, సాయి చరణ్, చైతన్య, సామ్యూల్ ,సన్నిత్ రెడ్డి, దాసరి కౌశిక్, తదితరులు, పాల్గొన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీలలో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ యూనివర్సిటీలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రెహమాన్ విద్యారంగాన్ని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని కోరారు. యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని, యూనివర్సిటీల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి ఉచితంగా మెస్, హాస్టల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ తెలంగాణ యూనివర్సిటీ కన్వీనర్ గా సాయి, కో కన్వీనర్ లుగా సంజయ్, చందులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు నవీన్ కృష్ణ, యూనివర్సిటీ నాయకులు అజయ్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జారండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమబద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

## శ్రీ మార్కండేశ్వర దేవస్థానం యందు కార్తీక దీపోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర దేవస్థానము యందు 25న సాయంత్రం 5 గంటలు నుండి 9 గంటలు వరకు కార్తీక దీపోత్సవం కార్యక్రమము నిర్వహించబడుతుందని దేవాలయ కమిటీ అధ్యక్షుడు సూరపల్లి కుచేల్, ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేష్ ఒక ప్రకటన లో తెలిపారు. మహాశివుడికి ఎంతో ప్రీతికరమైన కార్తీక మాసంలో సోమవారం రోజున శివలింగానికి అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించ బడతాయిని గ్రామమహిళలందరూ టెంకాయ మరియు నివాళులతో మార్కండేశ్వర దేవస్థానములో జరిగే కార్యక్రమం ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# ఏమి సాధించారని ప్రభుత్వం విజయోత్సవాలు

**రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట తప్పి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ...?**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట తప్పి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలోని వారి వైఫల్యాలను నిరసిస్తూ రాష్ట్ర బీజేపీ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు డిసెంబర్ 1'వ నుంచి 5'వ తేదీ వరకు చేపట్టవలసిన పాదయాత్రయొక్క సన్నహ సమావేశం, కూకట్ పల్లీ నియోజకవర్గ యాత్ర, వడ్డేపల్లి రాజేశ్వరరావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో కూకట్ పల్లీ బిజెపి కార్యాలయం నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా యాత్ర ప్రాముఖ్ అర్యనపల్లి సూర్యరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు విచ్చేశారు, ఈ యాత్రలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని దిగ్విజయంగా నిరసన యాత్ర విజయవంతం చేయాలని సమావేశానికి విచ్చేసినటువంటి కార్యకర్తలను ఉద్దేశించి నాయకులు వారి సూచనలను తెలియజేశారు, అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చినటువంటి 6 గ్యారంటీలను పూర్తిగా అమలు చేయకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం విజయోత్సవాలకు సిద్ధం కావడం విడ్డూరంగా ఉందని, మహారాష్ట్ర ఎన్నికల్లో మరాఠా ప్రజలు ఇచ్చిన తీర్పును దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఇకనైనా తన వైఖరిని మార్చుకొని ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, లేకుంటే కచ్చితంగా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని రాజేశ్వర్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ఎన్నికల సహాయ అధికారి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శంకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి




టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ యాదవ్,అధ్యక్షతన జరిగిన రాష్ట్రస్థాయి పదాధికారుల సమావేశంలో లాయర్స్ ఫోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమని లాయర్స్ ఫోరం పర్ సోషల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కార్యనిర్వాక అధ్యక్షునిగా నియమిస్తున్నట్టు ప్రకటిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన హైకోర్టు న్యాయవాది నరి స్వామి న్యాయవాదిగా విశేష సేవలు అందిస్తూనే సామాజికవేత్తగా అనేక వేదికలపై తమ యొక్క అనర్గలమైన ఉపన్యాసాలతో వాక్చాతుర్యంతో నాయకత్వ లక్షణాలని తెలియజేస్తూ వస్తున్నారు.అందుకనే వారికి పదవి బాధ్యతలు పెంచుతూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నామని తెలియజేస్తూ వారికి శుభాభివందనాలు తెలియజేశారు.ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్, పదాధికారులందరికీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాద సోదరులందరికీ ధన్యవాదాలు అన్నారు.కార్యక్రమంలో న్యాయవాదులు సంపత్ కుమార్,ఓం ప్రకాష్ యాదవ్,మహేష్ బాబు,వినోద్ కుమార్,మల్లేష్ యాదవ్,వెంకటేష్ గౌడ్,అనేకమంది జూనియర్ న్యాయవాదులు, పాల్గొన్నారు.

## శ్రీ జగదాంబ మాతు శ్రీ సేవాలాల్ మహారాజ్

**విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం మోస్రా మండల పరిధిలోని చే (6) నంబర్ తండా నూతనంగా నిర్మించిన శ్రీ జగదంబా మాతా - శ్రీ సేవలాల్ మహారాజ్ జి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలలో చివరిరోజు ఆదివారం కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవ్యవసాయసలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .ఈ సందర్భంగా పోచారం ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానికులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదన్ని స్వీకరించారు. అనంతరం స్థానిక ప్రజలు జగదంబా మాతా - శ్రీ సేవలాల్ మహారాజ్ ఆలయానికి ప్రహరీ గోడగ్రామంలో సీసీ రోడ్డు మంజూరు చేయాలని పోచారం దృష్టికి తీసుకువచ్చారు, ప్రహరీగోడను, సీసీరోడ్డును మంజూరు చేస్థానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో మోస్రా మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు,తదితరులు,పాల్గొన్నారు.

## కొత్తబాద్ మాజీ సర్పంచ్ సాయిలును పరామర్శించిన అంబేద్కర్ సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైషయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం కొత్తబాద్ మాజీ సర్పంచ్ బేగరి సాయిలు తండ్రి కొద్దిరోజుల క్రితం మరణించారు.అందువల్ల వారి నివాసంలో మాజీ సర్పంచ్ సాయిలు ను ఆదివారం దళిత సంఘాల నాయకులు బాన్స్ వాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నేర్రే నర్సింలు అల్ ఇండియా అంబేద్కర్ సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైషయ్య అంబేద్కర్ సంగం జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి, అల్ ఇండియా అంబేద్కర్ సంగం డివిజన్ ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు ,బోర్లం గ్రామమాలమహానాడుఅధ్యక్షులు బేగరి డాక్టర్సాయిలుపరామర్శించి మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘం ప్రతినిధులు,తదితరులు, పాల్గొన్నారు.



TIMES OF VARTHA (25-11-2024)MAD_times of varha main (13-2).qxd 11/25/2024 6:20 AM Page 4



# కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరుబాట

### గెలిచిన, ఓడిన కార్మికుల పక్షానే ఏఐటియుసి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




ఏఐటియుసి యూనియన్ గెలిచిన, ఓడిన నిరంతరం కార్మికుల పక్షానే నిలుస్తూ, కార్మిక సమస్యల పరిష్కారానికి కోసం పోరుబాటకు సైతం వెనుకాడబోమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) బెల్లంపల్లి బ్రాంచ్ ఇంచార్జ్ చిప్ప నరసయ్య, బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ లు స్పష్టం చేశారు. ఏరియాలోని కాసీపేట 2 గని పై యూనియన్ గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్ అధ్యక్షతన కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ద్వార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కోల్ కట్టింగ్ కార్మికులకు నాణ్యమైన బిట్లు, డ్రిల్ రాడ్లు రావట్లేదని ఆరోపించారు. షిఫ్టులో టెక్నీషియన్లకు హెల్పర్లను ఇవ్వాలని, వారికి హ్యాండ్ గ్లౌజ్ లు రావట్లేదన్నారు. కార్మికులకు నాణ్యమైన బూట్లు హెల్మెట్ రావట్లేదని తెలిపారు. ఫ్యాన్ హౌస్ దగ్గర ఫ్యాన్ ఆపరేటర్ ఉండడానికి రూమ్ ఏర్పాటు చెయ్యాలిని , బైక్ షెడ్ నిర్మించాలిని , బ్యాంక్ హెడ్ షెడ్ ను విస్తారించాలని, బ్లాక్ స్మిత్, వెల్డర్, దగ్గర షెడ్లు నిర్మించాలిని డిమాండ్ చేశారు. లైన్ మెన్ కార్మికులకు ఫిష్ బొల్ట్స్, కీళ్లలు రావడం లేదని , వెంటిలేషన్ కొరకు వాడే బ్రాటీస్ క్లాత్ రావడం లేదని, రూఫ్ సపోర్టింగ్ కొరకు2.4 రూఫ్ బొల్ట్స్, డబుల్ స్ట్రాప్స్ రేకులు రావడం లేదని ఆరోపించారు. కార్మికేతరులు ఆక్రమించుకున్న సింగరేణి క్వార్టర్ల లను తిరిగి స్వాధీనం చేసుకొని, కార్మికులకు ఉండడానికి క్వార్టర్ లలో సదుపాయాలు కల్పించాలిని డిమాండ్ చేశారు. చలికాలం కార్మికులకు గరం కోట్లు ఇవ్వడం లేదని, మెయిన్ రోడ్డు నుండి గని వరకు వీది దీపాలు ఏర్పాటు చేయ్యాలన్నారు. గనిలో స్కావేంజర్ ని నియమించాలని, కార్మికులు సామాను భద్రపరుచుట కొరకై రెస్ట్ హాల్ లు నిర్మించాలని, ల్యాంప్ రూంలో కొత్త ఎక్సప్లోడర్స్, ఛార్జర్స్ లు వ తెప్పించాలిని, క్యాప్ లాంప్ స్పేర్ పార్ట్స్ రావడం లేదని, ఇంటర్నల్, అవుట్ సైడ్ లైటింగ్ ఏర్పాటు చేయడానికి ట్యూబ్ లైట్స్ రావడం లేదని ఆరోపించారు. టెండల్ పనికి ఉపయోగించే మాలిన రోప్ తాడు అత్యవసరం ఉందని,ఎస్కాట్ పనులకు వాడే 5,10 టన్నుల నైలన్ రోప్ స్లింగ్స్ అవసరం ఉందని, అదేవిధంగా రెండు 5 టన్నుల కుప్పిలు, ఒక 10 టన్నుల కుప్పి తెప్పించాలని డిమాండ్ చేశారు. ల్యాంప్ రూం, క్యాంటిన్ నుండి మ్యాన్ వే వరకు అదేవిధంగా బాత్రూం లకు వెళ్లేదారిలో ఇంటర్నల్ రోడ్స్ వేయించాలని కోరారు. అనంతరం సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరుతూ గని మేనేజర్ జి లక్ష్మీనారాయణ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గని యూనియన్ అసిస్టెంట్ పిట్ కార్యదర్శి బొద్దుల వెంకటేష్, పిట్ కమిటీ ఉపాధ్యక్షులు కొండపల్లి నరసయ్య, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ సుభాష్ చంద్రబోస్, సూరమల్ల వినయ్ కుమార్, నాయకులు జహిద్, దేవులపల్లి శ్రీనివాస్, మూర్తి, సాగర్, బి రవి, మణికంఠ, తిరుపతి,లింగయ్య శివ గౌడ్, మహేష్ లు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో వన సమారాధన



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలోని చిరునోముల గ్రామ సమీపంలో గల మామిడి తోటలో ఆదివారం అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఆదివారం వన సమారాధన నిర్వహించడం జరిగింది అందరూ కలిసిమెలిసి సరదాగా గడిపారు. సహంపక్తి భోజనాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మరీదు పుల్లయ్య, కార్యదర్శి రమేష్, అన్ని గ్రామ పంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యం

### ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు రెడ్యా నాయక్



టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం గత 10 పది,సంవత్సరాలుగా టిఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన పేద ప్రజల సమస్యలను,కష్టనష్టాలను తెలుసుకుంటున్న డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలకు,నిర్లక్ష్యానికి గురైన వాళ్లకు,కష్టకాలంలో ఉన్న ప్రజలకు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సామాజిక,ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రగతికి చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు రెడ్యా నాయక్,పార్టీ కార్యకర్తలు,పాల్గొన్నారు.

## ఎస్టియుటిఎస్ జిల్లా అధ్యక్షునిగా బట్టారి వెంకటేశ్వర్లు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా ఎస్టియుటిఎస్ జిల్లా అధ్యక్షునిగా బట్టారి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన సమావేశంలో సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎస్టియుటిఎస్ జిల్లా నూతన అధ్యక్షుడిగా బట్టారి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ బాపు, గౌరవ అధ్యక్షులుగా వి కరుణాకర్,అసోసియేట్ అధ్యక్షులుగా ఏ సత్తయ్య, ఉపాధ్యక్షులుగా వి పద్మ, బి మన్మోహన్, కే మహాలక్ష్మి, అదనపు ప్రధాన కార్యదర్శిగా ఎం సుమన్, జిల్లా కార్యదర్శులుగా టీ జయ, ఎన్ శ్రీరామ్, బి మాధవి, డి స్వప్న, దేవి, హార్దిక, కార్యదర్శిగా పి సత్యనారాయణ, ఫైనాన్స్ కమిటీ మెంబర్లుగా డి గంగుతాయి, పి సుజాతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పార్వతి రెడ్డి హాజరై నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు పూర్తిస్థాయిలో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఉపాధి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని జియో నెంబర్ 317 ప్రకారం బాధితులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే నూతన పిఆర్సిని అమలు చేయాలన్నారు. అనంతరం జిల్లా నూతన అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన డిఏ లు ఇతర అలవెన్స్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరంతరం విద్యార్థుల కోసం సమాజం కోసం ఉపాధ్యాయులు ఎంతో శ్రమిస్తున్నారని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతుందని, ప్రభుత్వం పాఠశాలలో అన్ని సౌకర్యాలు మెరుగుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు, నాయకులు శంకర్, భీమ్రావు, ఆర్ మల్లేష్ లు పాల్గొన్నారు.

## యలంపల్లికు మంత్రి పొంగులేటి పరామర్శ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



కాంగ్రెస్ సీనియర్ నాయకులు యలంపల్లి రంగయ్య ని మంత్రి పొంగులేటి నాగులవంచ లో ఆదివారం పరామర్శించారు. యోగ క్షేమ సమాచారం తెలుసుకున్నారు. కార్యక్రమంలో పొంగులేటి క్యాంప్ ఇంచార్జి దయాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టి నాయకులు కిలారు మనోహర్, కొడపల్లి శేఖర్ రెడ్డి, విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంత య్య, జర్నలిస్ట్ నన్నక అప్పారావు కాంగ్రెస్ నాయకులు యలంపల్లి సతీష్ పాలోగోన్నారు.

# అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేనా..?


# పాదచారుల కష్టాలు తీరేనా?

**అండర్ బ్రిడ్జ్ కోసం మండల వాసుల ఎదురుచూపు...**

**రైల్వే ట్రాక్ దాటడానికి అగచాట్లు**

**తీవ్ర ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, మహిళలు**

**మెట్ల నిర్మాణం వలన ఉపయోగం అంతత మాత్రమే అంటున్నా ప్రజలు**





టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

2014 సంవత్సరంలో బోనకల్ మండల కేంద్రంలో వైరా జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై రైల్వే బ్రిడ్జి నిర్మాణం వలన మండల కేంద్రం రెండు ముక్కలుగా చీలిపోయింది.రైల్వే గేట్ కు ఉత్తరం వైపు ఉన్న 18 గ్రామాల ప్రజలు మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయం,మండల పరిషత్ కార్యాలయం,ఐకెపి కార్యాలయం వివిధ బ్యాంకులు కు వెళ్లాలంటే రైల్వే గేట్ దాటి వెళ్లవలసి వస్తుంది. ఇటీవల 3వ రైల్వే లైన్ నిర్మాణం చేపట్టుతున్న నేపథ్యంలో రైల్వే శాఖ వారు రైల్వే ట్రాక్ ఇరువైపులా రాకపోకలు కొనసాగకుండా ఇనుప జాలిని ఏర్పాటు చేస్తున్నారు.ఈ జాలి నిర్మాణం పూర్తయితే రైల్వే ట్రాక్ పై అటు నుండి ఇటుగా ఇటు నుండి ఇటుగా రాకపోకలు పూర్తిగా నిషేధించబడతాయి.అలా జరిగితే పాదచారులు కూడా రెండు కిలోమీటర్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి మీద నుండి నడిచి వెళ్లవలసి వస్తుంది.మండల కేంద్రంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం జరిగితే పాదచారులకు, వాహనదారులకు ప్రయాణ సులభతరంగా ఉంటుందని, రైల్వే ఓవర్ బ్రిడ్జికి మెట్ల నిర్మాణం జరిగిన కానీ మహిళలు వృద్ధులు మెట్లు ఎక్కటానికి ఇబ్బందులు పడతారని, మెట్ల నిర్మాణం వలన ఉపయోగం అంతంత మాత్రమే అని పలువురు అభిప్రాయపడుతున్నారు,రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామరెడ్డి కు, రైల్వే జీఎం కు పలుమార్లు మండలవాసులు స్థానికులు వినతిపత్రం ఇవ్వటం జరిగినది.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అండర్ బ్రిడ్జి నిర్మాణం పై దృష్టి పెట్టి త్వరగతిన అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకొని తమ కష్టాలు తీర్చాలని పలువురు కోరుకుంటున్నారు.

### అండర్ బ్రిడ్జ్ లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం : రంగా జనార్ధన్



గత 30 సంవత్సరాలుగా స్థానికంగా నివసిస్తున్నాం,రైల్వే వారు బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంతో స్టేషన్ రావినూతల వాసులు అటువైపు ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు,వైద్యం నిమిత్తం హాస్పటల్ కు వెళ్లాలంటే బ్రిడ్జిపై రెండు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని,ప్రస్తుతం మూడో రైల్వే లైన్ నిర్మాణం చేపట్టడంతో రైల్వే గేట్ దాటేందుకు పాదచారులకు అనుమతి నిషేధించ డంతో మాకు సమస్య జటిలంగా మారిందని తక్షణమే మాకు అధికారులు చొరవ తీసుకొని అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి.

## విహెచ్పిఎస్ చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



వికలాంగుల హక్కుల పోరాట సమితి(విహెచ్పిఎస్) ఆధ్వర్యంలో నవంబర్ 26న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించూ చేయూత పెన్షన్ దారుల ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వీహెచ్పీఎస్ జాతీయ కోర్ కమిటీ కో చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ కోరారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలకు పెన్షన్ 2 వేల నుండి 4 వేలకు పెంచాలని, దివ్యాంగులకు 4 వేల నుండి 6 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వికలాంగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్ల లలో వారికి ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని, 2017 దివ్యాంగుల చట్టాన్ని అన్ని శాఖల్లో అమలు చేయాలని, దివ్యాంగుల ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. నామినేట్ పదవులలో సైతం దివ్యాంగులకు అవకాశం కల్పించాలని, రైలు, బస్సులు ఉచిత ప్రయాణం కల్పించాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, ఆసరా పెన్షన్ దారలు హాజరై, విజయవంతం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ నాయకులు రామ్ శ్రీనివాస్, ముల్కల రాజేంద్రప్రసాద్, వాసాల రాజు, రమేష్, కుమార్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## నేతకాని మహార్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సునార్కర్ రాంబాబు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



నేతకాని మహార్ సంక్షేమ సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన సునార్కర్ రాంబాబు నియమితులయ్యారు. అదేవిధంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా బెడ్డల లక్ష్మిరాజాం నియమితులయ్యారు. ఈమేరకు వీరిరువురి కి ఆదివారం బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ లు నియామక పత్రాలు అందజేశారు. అదే విధంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి వెంకటేష్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జాడి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షుడిగా జాడి తిరుపతి,జిల్లా అధికార ప్రతినిధి కొండగుర్ల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా కలాలి భీమయ్య, సదువుల రమణ, దుర్గం శ్రీనివాస్ లను నియమిస్తూ, నియమక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సునర్కార్ రాంబాబు మాట్లాడుతూ, తమపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కు, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేతకాని హక్కుల కోసం జాతి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు.



TIMES OF VARTHA (25-11-2024)MAD_times of varha main (13-2).qxd 11/25/2024 6:20 AM Page 5



## తుంగతుర్తి మార్కెట్ చైర్మన్‌గా తీగల గిరిధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ నియమకం నూతనకల్ మండలం కేంద్రానికి చెందిన తీగల గిరిధర్ రెడ్డి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. నా ఎన్నికకు సహకరించిన మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి, శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్‌కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తుంగతుర్తి మార్కెట్ డెవలప్మెంట్‌కు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకుంటానని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాల అనుసారం నడుచుకుంటానని పార్టీ అభ్యున్నతికి పాలుపంచుకొని కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కాపాడుకుంటాననిఈ సందర్భంగా తెలియజేశారు.

## తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్‌గా చింతకుంట్ల వెంకన్న

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తిమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులైన గొట్టిపర్తిగ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల పార్టీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల వెంకన్న నియమితులయ్యారు. ఈ సందర్భంగా చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్‌గా నియమించిన తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ మందుల సామెల్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ అభ్యున్నతికి ఎల్లవేళలా శ్రమిస్తానని తెలియజేశారు. మండలంలో పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పద్మశాలీలు సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి

**కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేపించి**

**పద్మశాలీ అని రాయాలి**

**కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వాలు పద్మశాలీలకు సంక్షేమ పథకాలు అందించాలి**

**కార్తీకమాస వన భోజనాలు కార్యక్రమంలో ఈగ మల్లేశం**



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

వరంగల్ మహానగరంలోని ఖిలా వరంగల్ గ్రౌండ్ లో ఆదివారం కార్తీక మాస వన భోజనాల కార్యక్రమం పద్మశాలీల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత పద్మశాలీ సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కానీ, ప్రస్తుత ప్రభుత్వం కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత కులాల మీద రాజకీయాలు నడుస్తున్నటువంటి తీరు చూస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పద్మశాలీలకు రావలసిన సంక్షేమ ఫలాలు అందించడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే అనే పేరు మీద సర్వే జరుపుతున్నందున మీరంతా సమగ్ర సర్వేకు సహకరించి మీ కుటుంబంలో ఉన్నటువంటి సభ్యుల పేర్లు నమోదు చేస్తూ తప్పనిసరిగా పద్మశాలీలు అని విధిగా రాయాలని సూచించారు. ఏ కులానికైనా జనాభా ప్రాతిపదికన సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న ఈ ప్రభుత్వాలు అత్యధిక జనాభా కలిగిన పద్మశాలీలు వెనుక పడటానికి కారణం మన జనాభాను మనం నిరూపించుకోకపోవడమేనని తెలిపారు. సమగ్ర సర్వేను ఉపయోగించుకొని తప్పనిసరిగా విధిగా పద్మశాలీ అని రాయాలని కోరారు. కొన్ని కులాలు కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పరిమితంగా ఉన్నాయి. కానీ భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో ఉన్న ఏకైక కులం పద్మశాలీ కులం అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలీ కులస్తులకు ఈ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన తమకు అత్యధిక సీట్లు కేటాయించాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తమకు రావలసిన సంక్షేమ పథకాలకు కూడా సింహ భాగం కేటాయించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఎప్పుడు లేని విధంగా నేడు పద్మశాలీల సంఘటితాన్ని చూస్తే చాలా సంతోషంగా ఉందని, ఇదే స్ఫూర్తితో మును ముందుకు పోవాలని ఆశించారు. ముఖ్యంగా అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను ఈగ మల్లేశం శాలువా కప్పి, మెమొంటో అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ వద్నాల నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంటాల రాజు, అర్బన్ అధ్యక్షులు కుసుమ సతీష్, జిల్లా యూత్ అధ్యక్షులు బేతి అశోక్ బాబు, జిల్లా నాయకులు రామ బాబురావు, మార్గం ఎల్లయ్య, డిఎన్ మూర్తి, చిప్ప వెంకటేశ్వర్లు, పాసికంటి రమేష్, పోతన వెంకటేశ్వర్లు, తుమ్మ రమేష్, సురేందర్,సూర్యనారాయణ, రాజు, వివిధ హోదాలలో ఉన్న పద్మశాలీలు, ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో 98 శాతం సమగ్ర ఇంటింటి సర్వే పూర్తి

**త్వరలో 100% పూర్తి చేస్తాం**

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు వెల్లడి.**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈనెల 9వ తేదీ నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 98 వ శాతం మేర నిర్వహించడం జరిగిందని. త్వరలోనే 100% శాతం సర్వే పూర్తి చేయనున్నామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని మండలంలో కానీ, గ్రామ పంచాయతీలలోని, ఆవాస ప్రాంతాల్లో ఎవరైనా సర్వే నిర్వహణకు సంబంధించిన అధికారులు మీ వద్దకు రాకున్నా ,అదేవిధంగా మీరు అందుబాటులో లేకపోవడం, లేదా మీ ఇంటికి తాళం



వేసి ఉన్న సందర్భంలో గానీ సర్వేలో నమోదు కానీ కుటుంబాలు100% నమోదు కొరకు సహకరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు కోరారు. .ఇందులో భాగంగా సర్వే లో ఇంకా మిగిలిన ఉన్న కుటుంబాలు సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి, మీ మండలాల పరిషత్ అభివృద్ధి అధికారులను చరవాణిల ద్వారా లేదా ప్రత్యక్షంగా సంప్రదించి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లా నోడల్ అధికారి /జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ ను సంప్రదించి మీ కుటుంబాన్ని ఇట్టి సర్వేలో నమోదు చేయించుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు లో కోరారు.

## నేడు బాన్సువాడ నియోజకవర్గంలో పర్యటించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

25 నవంబర్ 2024 సోమవారం రోజున బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, భూమిపూజ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరు కానున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఉదయం 11 గంటలకు బాన్సువాడ గ్రామీణ మండలం నాగారం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ ఉదయం 11.30 గంటలకు బాన్సువాడ గ్రామీణ మండలం కొల్లూరు గ్రామంలో డబుల్ బెడ్ రూం ఇళ్లను, మధ్యాహ్నం 12 గంటలకు కొల్లూరు - నాగారం గ్రామాల జనరల్ ఫంక్షన్ హాల్ ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు బీర్కూరు మండలం బరంగ్ ఏడికి గ్రామంలో సిసి రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేస్తారని ఆయన వ్యక్తిగత సహాయకులు రెడ్డిపల్లి భగవాన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

## అంబటికి రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



స్వాతంత్ర సమరయోధులు జిల్ల కాంగ్రెస్ నాయకులు అంబటి వీరయ్యకినివాళి అర్పించిన రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి .ఈ కార్యక్రమంలో పొంగులేటి క్యాంప్ ఇంచార్జి దయాకర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ అద్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు ,ఈ కార్యక్రమంలో పొంగులేటి క్యాంప్ ఇంచార్జి దయాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అద్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టి నాయకులు కిలారు మనోహర్, కూరపాటి కిషోర్ , కొడపల్లి శేఖర్ రెడ్డి, బొర్ర ప్రసాద్, కాంద్ర పిచ్చయ్య, నారపోగు కొండల్ రావు , కంభం వీరభద్రం, కొంపల్లి శేషయ్య, గార్లపాటి కాంతారావు ,నారగాని శ్రీను , యల్లంపల్లి అప్పారావు, ఆలస్యం బసవయ్య, వెచ్చా మంగపతిరావు, అంబటి లచ్చయ్య , అంబటి శరత్ , ముత్తినేని వెంకటేశ్వరావు ,సిలివేరు శంకర్, కంభం నాగెశ్వరావు, నెల్లూరి రమేశ్ , యలంపల్లి సతీష్, తన్నీరు నరసింహారావు, మండల టీడీపీ కార్యదర్శి తేలుకుంట్ల శ్రీనివాసరావు, విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, జర్నలిస్ట్ నన్నక అప్పారావు మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు పాలోగోన్నారు.

## జగన్నాధపురంలో వనభోజనాల సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో మాలల వనభోజనాల సంబరాలు నిర్వహించారు. సుమారు 50 కుటుంబంలతో, ఆనందోత్సవాలతో మామిడి తోటలో నిర్వహించారు. డిసెంబర్ ఒకటో తారీకు జరగబోయే మాలల సింహగర్జన గురించి మన మాల నాయకులు బందెల నాగార్జున,కాశీమల వెంకయ్య, గంటెల నాగేశ్వరావు,మర్రి ప్రకాష్ ( లాయర్), కొర్లపాటి చిరంజీవి, ఇంటికి ప్రతి ఒక్కరు వచ్చి మాలల సత్తా ఏంటో చూపించాలి హైదరాబాదులో జరిగే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగన్నాధపురం మాల సహెూదరులు కుటుంబాలతో కలిసి విందు చేసి సంబరాలు చేసుకున్నారు.

## పంత్ @27కోట్లు

(మొదటి పేజీ తరువాయి)..

డెవాన్ కాన్వే రూ. 6.25 కోట్లు, రాహుల్ త్రిపాఠి రూ. 3.40 కోట్లు, రచిన్ రవీంద్ర రూ. 4 కోట్లు, అఫ్గాన్ స్పిన్నర్ నూర్ అహ్మద్ రూ. 10 కోట్లకు సూపర్‌కింగ్స్‌కు శిబిరంలో చేరారు.
సన్‌రైజర్స్ సూపర్ : సన్‌రైజర్స్ హైదరాబాద్ వేలంలో మంచి వ్యూహం అమలు చేసింది. మహ్మద్ షమి రూ. 10 కోట్లు, హర్షల్ పటేల్ రూ. 8 కోట్లు, రాహుల్ చాహర్ రూ. 3.20 కోట్లు, ఆడం జంపా రూ. 2.40 కోట్లు, ఇషాన్ కిషన్ రూ. 11.25 కోట్లతో కొనుగోలు చేసింది. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ రూ. 12.25 కోట్లకు గుజరాత్ టైటాన్స్‌కు దక్కాడు. ప్రసిద్ కృష్ణ రూ. 9.50 కోట్లకు టైటాన్స్‌తో చేరాడు.

## కూకట్ పల్లిలో కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహెూత్సవం

**పాల్గొన్న తూము వినయ్ కుమార్, తెల్ల హరికృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కాపు వనభోజనం మహెూత్సవ వేడుకలు కూకట్ పల్లి కెపిహెచ్బి కాలనీలోని భువన విజయం గ్రౌండ్ లో కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమానికి జంట నగరాల నుంచి కాపు సోదర సోదరీమణులు, రాజకీయ ప్రముఖులు, విద్యావేత్తలు, సినీ టీవీ ప్రముఖులు, వ్యాపారవేత్తలు కుటుంబ సమేతంగా విచ్చేసినారు, ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబిసి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, సినీ యాక్టర్ హేమ, వినోద్, బాశెట్టి నర్సింగ్ రావు, తూము సంతోష్, జె సంతోష్, జి అవినాష్, కూకట్ పల్లి, శేర్లింగంపల్లి నియోజకవర్గాల కాపు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక వన భోజనంలో పాల్గొని పూజలు నిర్వహించిన కార్పొరేటర్ మాధవరం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కార్తీక మాస సందర్భంగా వీర శైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో పాత శివాలయం కూకట్పల్లి నందు 9వ సామూహిక ఉమామహేశ్వర వ్రతాలు, శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్ లో శేషాద్రి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటుచేసిన కార్తీక వన భోజన కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కార్తీక మాసంలో వనభోజనాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది అని .ఆధ్యాత్మిక చింతన తో పాటు ఆనందం ఆరోగ్య సందేశం కార్తిక వనభోజనాలు మనకు అందిస్తాయన్నారు. దేశ సంస్కృతి సాంప్రదాయాలు హైందవ సాంప్రదాయాలను అనుసరిస్తున్నాము ఆయుర్వేదిక శాస్త్రం ప్రకారం మంచు కురిసే వేళలో ఉసిరి చెట్టు కింద భోజనాలు వండుకొని ఆరగించడం వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందుతారన్నారు.



## అభయ ఆంజనేయస్వామి ఆలయ నూతన అధ్యక్షుడిగా బండి సదానందం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని మారుతి నగర్ అభయ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ ఎన్నికయ్యారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో దేవస్థానం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బండి సదానందం యాదవ్, గౌరవ అధ్యక్షునిగా మూల రవీందర్ రెడ్డి, బండారి సత్యనారాయణ, నాగుల దుర్గయ్య, ఉపాధ్యక్షులుగా రాగిడి రామ్ రెడ్డి, కుంట తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా మంచికట్ల రమేష్, జాయింట్ కార్యదర్శిగా సిరిపురం లక్ష్మణ్, కోశాధికారిగా పెద్ది రాజన్న, న్యాయ సలహాదారునిగా మేకల రాజన్న, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మేకల శంకర్, కార్యవర్గ సభ్యులుగా నగేష్, రాజశేఖర్, సదానందం, రాజయ్య, వీరేశం, కనకయ్య, రమేష్, శ్రీనివాస్ లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఆలయ నూతన అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ, తలపెట్టిన పనిలో విజయాన్ని అందుకునేలా ధైర్యాన్ని ముందు నడిపిస్తున్న ఆంజనేయ స్వామి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండి జీవితంలో ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఆకాంక్షించారు భగవంతుని వేడుకున్నారు ఆలయ నూతన అధ్యక్షునిగా ఆలయ అభివృద్ధికి నిరంత కృషి చేస్తాడు తెలిపారు. ఈ కార్యక్రమాలు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక వనభోజన మహెూత్సవంలో పాల్గొన్న బాగ్ అమీర్ మున్నూరు కాపు కుటుంబ సభ్యులు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కార్తీక మాసం సందర్భంగా మున్నూరుకాపు కులస్తుల వనసమారాధన, ఆత్మీయ కలయిక కార్యక్రమం పటేల్ కుంట పార్క్ వద్ద ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి బాగ్ అమీర్ మున్నూరు కాపు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు, ఈ కార్యక్రమంలో బాగ్ అమీర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా అల్లం మహేష్ కుమార్ ని, ప్రధాన కార్యదర్శిగా ఆకుల బాలకృష్ణని, కోశాధికారిగా మన్నే కమలాకర్ నీ మున్నూరు కాపు కుల పెద్దలు అందరూ ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చింతల యాదగిరి, ఆకుల లక్ష్మణ రావు, దండే అశోక్ కుమార్ , దండే శ్రీనివాసరావు, దండే ప్రభు, దండే శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు...

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
25-11-2024


# ఏబిసిడి వర్గీకరణను అడ్డుకుంటున్న ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి

**వర్గీకరణను అడ్డుకునే ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ ఎందుకు సస్పెండ్ చేయడం లేదు**

**మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవిందర్**



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

ఏబిసిడి వర్గీకరణను అడ్డుకుంటున్న ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ ఎందుకు సస్పెండ్ చేయడం లేదని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవిందర్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను నరసయ్య లు ప్రశ్నించారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ పై సుప్రీంకోర్టులో ఆగస్టు 1న తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తెలంగాణ రాష్ట్రంలో ఏబిసిడి వర్గీకరణ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో కొంతమంది ఏబిసిడి వర్గీకరణను అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు రాష్ట్రవ్యాప్తంగా ఏబిసిడి వర్గీకరణ వ్యతిరేక ఉద్యమాన్ని చేపడుతూ మాల మాదిగల మధ్య చిచ్చులు పెడుతున్నారని అన్నారు. స్వయంగా అధికార కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేస్తామని ప్రకటించినప్పటికీ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు దాన్ని అడ్డుకోవాలని చూస్తున్నా మరి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వారిని హెచ్చరించకుండా సస్పెండ్ చేయకుండా ఉండడం అనేది విడ్డూరంగా ఉందన్నారు. అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని కాదని ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వారిని కనీసం కూడా హెచ్చరించకపోవడం ఆందోళనగా ఉందన్నారు. ఏది ఏమైనా ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉండాలని, రాష్ట్రంలో ఉన్న మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. కాదని మాలలు చేసే ఒత్తిడిలో మాదిగలకు అన్యాయం చేస్తే భవిష్యత్తులో మాదిగల చేతిలో వచ్చే స్థానిక ఎన్నికలతో పాటు అన్ని రకాలుగా కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నష్టపోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాస్ రాష్ట్ర నాయకులు జన్ను రాములు, టీఎంఆర్పిఎస్ నాయకులు మరుపట్ల అంజయ్య, మాస్ నాయకులు మారపల్లి ఎల్లయ్య, చంద్రమౌళి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి మామిండ్ల చంద్రయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియూ హెచ్ యూనివర్సిటీలో మహిళల బాస్కెట్ బాల్ జట్టు ఎంపిక

**ఎంపికైన క్రీడాకారుల ను అభినందించిన ఆంధ్ర యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ విజయ్ మోహన్, నల్లగొండ అశోక్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం జెఎన్టిహెచ్ యూనివర్సిటీలో సౌత్ జోన్ బాస్కెట్బాల్ మహిళ జట్టు ఎంపిక సెక్రెటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ యన్ ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.తెలంగాణ స్టేట్ టీం కోచ్ కళ్లెం అమృతరాజ్ సెలక్షన్ కమిటీ మెంబర్గా వ్యవహరించారు. ఆంధ్ర యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ విజయ్ మోహన్ పాల్గొని ఎంపికైన క్రీడాకారులను అభినందించడం జరిగింది. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు మహాత్మ గాంధీ యూనివర్సిటీ కేరళలో డిసెంబర్ 21వ తేదీ నుండి 24 వరకు జరిగే సౌత్ జోన్ మహిళ బాస్కెట్ బాల్ ఛాంపియన్షిప్లో జేఎన్టీయూ జట్టు పాల్గొనన్నట్లు సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ దిలీప్ తెలిపారు..

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం


టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



జిల్లా పరిషత.పాఠశాల ఆంధ్ర నగర 2005-06 సంవత్సరానికి చెందిన,10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం రోజు ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో,70 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని 18 సంవత్సరాల తర్వాత తిరిగి కలుసుకొని చిన్ననాటిజ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.మరియు నాటి విద్యా బోధన వల్లేనేడు, ప్రభుత్వ, ప్రైవేటు, పారిశ్రామిక విదేశాల్లో,స్థిరపడి, ఉన్నామని దీనికి విద్యాబుద్ధులు నేర్పిన గురువుల ఆశీర్వాదం వల్లే ఈ స్థాయిలో ఉన్నామని, ఈ సందర్భంగా ఉపాధ్యాయులను, రాందాస్ వెంకటరామిరెడ్డి షాదుల్లా కరుణశ్రీ శ్రీనివాస్ రాంప్రసాద్ గురువులను ప్రత్యేకంగా సన్మానించి, గురువుల ఆశీర్వాదములు పొందినారు. ఈ కార్యక్రమం ఆర్గనైజేషన్ బి. సురేష్ జి. సుధీర్,జానీ భాష, రఫిక్, సందీప్, అనిల్, శైలజ, స్రవంతి, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే వేముల

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె మండల పరిధిలోని కర్కయాలగూడెం కు చెందిన మహేష్ వివాహ వేడుక కు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ వివాహ బంధం ఒక సామాజిక బాధ్యతతో కూడిన బంధమని రెండు కుటుంబాలకు గౌరవాన్ని తెచ్చి పెట్టే గొప్ప సాంప్రదాయమైన వివాహాన్ని క్రమ పద్ధతిలో జీవించాలని కోరారు. వైవాహిక జీవితం లో అనేక ఒడుదొడుకులు వస్తాయని అవి ఆర్థిక పరమైన కుటుంబ పరమైన సామాజిక సాంప్రదాయ పరమైన సమస్యలు వచ్చినప్పుడు ఒకరినొకరు అర్థం చేసుకొని జీవించడం ఒక గొప్ప అవకాశం లాంటిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి వరుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

(పోతరాజు వెంకన్న)



మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూనె ముంతల విమల వెంకటేశ్వర్లను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ నా ఎన్నికలకు సహకరించిన మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి, ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాల అనుసారం నడుచుకొని మార్కెట్ డెవలప్మెంట్ కొరకు, కాంగ్రెస్ పార్టీ డెవలప్మెంట్ కొరకు అహర్నిశలు కష్టపడి పార్టీని పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటున్నానని తెలియజేశారు. నియోజవర్గంలోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు చైర్మన్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శోక సంద్రంలో ఉగ్గంపల్లి...!



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

కంటి వైద్యానికి వెళితే ప్రాణాలే కోల్పోయిన సంఘటన చోటుచేసుకుంది స్థానికులు మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన ఆది రవి,మౌనిక దంపతుల కుతురు హన్విక (5)సం"లు కంటిలో నలుసు పడిందని హైదారాబాద్ లోని హబ్సిగూడ ప్రాంతంలో ఆనంద్ కంటి ఆసుపత్రికి తీసుకెళ్లగా ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారని ఆపరేషన్ చేస్తుండగానే పాప చనిపోయిందని తెలిపారు.దీనికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని అన్నారు.

**మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన: మాజీ ఎమ్మెల్యే**

చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన ఆది రవి,మౌనిక దంపతుల కుతురు హన్విక (5)సం"లు కంటిలో నలుసు పడిందని హైదారాబాద్ లోని హబ్సిగూడ ప్రాంతంలోని ఆనంద్ కంటి ఆసుపత్రికి తీసుకెళ్లగా ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారని ఆపరేషన్ చేస్తుండగానే పాప చనిపోయిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నేడు ఢిల్లీకి సిఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)..

కచ్చితంగా ఉండబోతుందని, ఈ మేరకు ఇప్పటికే అధిష్ఠాన పెద్దలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. మంత్రివర్గ విస్తరణలో ఆరుగురికి ఇంకా అవకాశం ఉండటంతో వీటిలో ఎన్నింటిని భర్తీ చేయాలి, ఎవరెవవరికి ఇవ్వాలి, మంత్రివర్గంలో ప్రస్తుతం ప్రాతినిధ్యం లేని జిల్లాలు, సామాజిక వర్గాలు, గతంలో మంత్రి పదవికి హామీ ఇచ్చిన అంశాలపై పార్టీ పెద్దలతో సీఎం చర్చించనున్నారని పార్టీ వర్గాల సమాచారం. అలాగే కొన్ని కీలకమైన నామినేటెడ్ పోస్టుల భర్తీపై కూడా సీఎం చర్చించనున్నారని తెలిసింది. మంత్రివర్గ విస్తరణలో అవకాశం దక్కని ఆశావాహులకు కీలక నామినేటెడ్ పోస్టులు ఇచ్చే ప్రతిపాదనపై కూడా పార్టీ పెద్దలతో రేవంత్‌రెడ్డి చర్చించనున్నట్టు తెలిసింది.

## పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

**దళిత నిరుద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి**



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

ఢిల్లీలోని పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పార్లమెంట్ గా నామకరణం చేయాలని అదేవిదంగా కరెన్సీ పై, జాతీయ జెండాపై అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని దళిత నిరుద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పార్లమెంట్ గా నామకరణం చేయాలని, కరెన్సీ, జాతీయ జెండాపై అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని డిమాండ్ చేస్తూ, డిసెంబర్ 15 న ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిదంగా డిసెంబర్ 5 న దళిత నిరుద్యోగ సంఘం ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల చివర నుండి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఉన్నందున ఆ సమావేశాల్లోనే చర్చించి బిల్లు ప్రవేశపెట్టి కేబినెట్ ఆమోదం తెలపాలని అన్నారు. పార్లమెంట్ ముందు 205 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తమ నిరసన తెలపడం జరుగుతుందని అందులో భాగంగానే ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ బీసీ బిడ్డ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గిరిజన బిడ్డ, ఇద్దరు అంబేద్కర్ వారసులైన కూడా అత్యున్నత స్థానంలో ఉండి అంబేద్కర్ ను విస్మరించడం తీవ్ర ఆవేదనకు గురి చేస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ ను గౌరవించడం అందరి బాధ్యత అని అన్నారు. ఈ సమావేశంలో కంజర్ల సమ్మయ్య, గబ్బెట బాబు, మేడ ఆనందం, చిన్నపల్లి బాబు, మనోహర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా పోలేపల్లి శ్రీను

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా కోర్ట్ ఆవరణలో ఉత్కంఠ భరితంగా జరిగిన న్యాయశాఖ ఉద్యోగుల ఎన్నికలలో జిల్లా కోర్టులో బెంచ్ క్లర్క్ గా విధులు నిర్వహిస్తున్న పోలేపల్లి శ్రీను తన సమీప ప్రత్యర్థి అయిన కల్యాణ్ కుమార్ పై 8 ఓట్ల అధిక్యంతో గెలుపొందారు.పోటీలో ఉన్న మిగితా అభ్యర్థులైన డోలి అనిల్, వెంకన్నలు పోరాడి అపజయం పొందారు.అదే విదంగా జనరల్ సెక్రటరీగా కుడితి వెంకటరెడ్డి తన సమీప ప్రత్యర్థి అయిన భూక్య అనితపై 4 ఓట్ల అతి స్వల్ప మెజారిటీతో గెలుపొందారు.మిగిలిన అన్నిస్థానాలకు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ అభ్యర్థులు అసోసియేట్ ప్రెసిడెంట్ గా, అహ్మద్ ఖాన్ వైస్ ప్రెసిడెంట్ గా .స్వరూపారాణి, శివకుమార్, నిరీక్షణ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పూస శ్రీనివాస్, ట్రెజరర్ గా వీరు నాయక్, జాయింట్ సెక్రెటరీ గా వీరలక్ష్మి, రుచిత,ఝాన్సి లు, స్పోర్ట్స్ సెక్రెటరీ గా స్వాతి ఎన్నికయ్యారు.ఎన్నికల సంఘం అధికారులుగా జిల్లా కోర్టు పరిపాలన అధికారి క్రాంతి కుమార్,సూపరింటెండెంట్ అమరేందర్ లు విధులు నిర్వహించి గెలుపొందిన అభ్యర్థులందరికీ ధన్యవాదాలు తెలిపారు. పోలేపల్లి శ్రీను మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన తోటి న్యాయశాఖ ఉద్యోగులందరికి ధన్యవాదాలు తెలిపారు.వారి సమస్యలను న్యాయాధికారుల దృష్టికి తీసుకెళ్లి కమిటకి ఎన్నికైన మిగిలిన సభ్యుల సహకారంతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్నేహితులు, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు,జర్నలిస్టులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

(మొదటి పేజీ తరువాయి)..

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని, పార్టీ నుంచి కార్యకర్తలకు, స్థానిక నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని కవిత భరోసానిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఎమ్మెల్యే పార్టీ మారారనే అంశంతో సంబంధం లేకుండా గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. ప్రతి గ్రామంలో వాట్సాప్ గ్రూప్ లు, సోషల్ మీడియా సిద్ధం చేసుకోవాలని, కేసీఆర్ హయంలో ఎలా ఉంది, ప్రస్తుతం ఎలా ఉంది అనే అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని కవిత సూచించారు. కరెంటు కోతలు, రైతు భరోసా, మహిళలకు నెలకు రూ. 2,500 ఇవ్వకుండా ఎలా మోసం చేసారనే అంశాలను ఇప్పటినుంచే చెప్పాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్సీ కవిత సూచించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలను తీసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో జగిత్యాలలో మెజారిటీ సీట్లు గెలిచేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని పార్టీ నేతలకు సూచించారు. నీ కోసం తపించిన బిడ్డ కష్టాల్లో ఉండి, జైల్లో ఉన్నప్పుడు పార్టీ మారిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ రాజకీయాలకు మచ్చ తెచ్చారని కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు, జెడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

బీసీ నాయకులతో ఎమ్మెల్సీ కవిత సమావేశం

బీసీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. యునైటెడ్ ఫులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి మరియు బీసీ కుల సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. రేపు ఉదయం 11 గంటలకు కులగణన కమిషన్ కు ఎమ్మెల్సీ కవిత రిపోర్ట్ అందజేయనున్నారు. జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, బీసీ నేతలు గట్టు రాంచందర్ రావు, బొల్లా శివ శంకర్, ఆలకుంట హరి, ఉపేందర్, మఠం భిక్షపతి, రాజారాం యాదవ్, దావ సురేష్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీ తెలిపిస్తాం..

**బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి /రెంజల్

నిజంషుగర్ ఫ్యాక్టరీని తెరిపించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెరుకు పండించే రైతులు ముందుకు రావాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి,షాదిముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం వీరన్నగుట్ట తండా,బోర్గాం,మౌలాలి తండా గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా ఒక్కొక్క గ్రామ పంచాయతీకి రూ.20 లక్షల వ్యయంతో నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... గ్రామాలలో ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షల,ఎస్సీ ఎస్టీలకు రూ.6లక్షలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు.చెరుకు రైతులు ముందుకొచ్చి నట్లయితే చెరుకు ఫ్యాక్టరీని తెరిపిస్తామని అన్నారు. మాట ఇచ్చిన హామీ ప్రకారం రూ.5వందల బోనస్ ఇవ్వడం జరిగిందని, కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పుకు 6వందల కోట్లు వడ్డీలు చెల్లిస్తున్నామని చెప్పారు. జీవన భృతి కోసం వ్యవసాయ కూలీలు ఆందోళన చేయవలసిన అవసరం లేదని ప్రతి కూలికి రూ.12వేల ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు .ఇచ్చిన హామీ ప్రకారం ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతులకు రుణమాఫీ, రూ.500 కే సిలిండర్,200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులు పండించిన ధాన్యానికి రూ.5 వందల బోనస్ ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు.ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడమే కాంగ్రెసు ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈకార్యక్రమంలో మైనార్టీ వక్ఫ్ బోర్డు చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి,పార్టీ అధ్యక్షుడు మోబిన్ ఖాన్,మండల పార్టీ మాజీ అధ్యక్షులు జి.సాయిరెడ్డి, సిహెచ్ రాములు,ధనుంజయ్, సురేందర్ గౌడ్, సాయిబాబా గౌడ్,జావిదోద్దీన్ గంగాకృష్ణ, గయాసోద్దీన్,గంగా గౌడ్, బాబు



నాయక్, గణేష్ నాయక్, చిరిడిరవి, వినోద్ కుమార్, చౌకత్, భూమన్న, హాజీఖాన్, పోచయ్య, సాయగౌడ్, కురుఖాన్,కురుమే శీను,వెంకటి,ఒడ్డెక్క మోహన్,ఎమ్మెల్ రాజు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు యూత్ షేక్.షహెబాజ్, తదితరులున్నారు.